www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -164 ఆదివారం 25 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఇప్పటికే విచారం వ్యక్తం చేశా



మహిళల పట్ల యధాలాపంగా వ్యాఖ్యలు

ఇప్పటికే విచారం వ్యక్తం చేస్తూ ప్రకటన

మహిళా కమిషన్ ముందు హాజరైన కెటిఆర్

రాష్ట్రంలో మహిళల సమస్యలపై కమిషన్‌కు ఫిర్యాదు

రాఖీలు కట్టి పెద్ద మనసు చాటుకున్న మహిళా కమిషన్ సభ్యులు

2లో.



## అక్రమ కట్టడాల్ని కూల్చాల్సిందే

### నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

ఎన్ కన్వెన్షన్ కూల్చివేత

కన్వెన్షన్ కట్టడం అక్రమమని తేల్చిన అధికారులు

ఎఫ్ టీఎల్, బఫర్ జోన్ నిబంధనలకు విరుద్ధం

తుమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాల్లో

ఎన్ కన్వెన్షన్ ఒకటి అని వెల్లడి

తుమ్మిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలోని

అక్రమ నిర్మాణాలన్నింటినీ కూల్చేసినట్లు వెల్లడి

2లో.



### నాగార్జునకు ఊరట...

#### కూల్చివేతలు ఆపాలన్న కోర్టు

హైదరాబాద్‌లోని మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతపై సినీ నటుడు నాగార్జున తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో ఆయన హౌస్ మోషన్ పిటిషన్ వేశారు. హైడ్రా కూల్చివేతలపై స్టే ఇవ్వాలని నాగార్జున కోరారు. ఈ హౌస్ మోషన్ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేతలను ఆపాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ టి. వినోద్ కుమార్ ఈ తీర్పు వెల్లడించారు.

## దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ



2లో.

36మంది సైబర్ క్రిమినల్స్ పట్టివేత

ప్రత్యేక ఆపరేసన్ ద్వారా గుజరాత్‌లో అరెస్ట్

హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

## నిర్మలా సీతారామన్ తో భట్టి విక్రమార్క భేటీ

హైదరాబాద్ ఆగస్టు 24,ప్రజావినికిడి:

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. అందులో భాగంగా ఇవాళ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలిశారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిని వివరించి.. రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిందిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరాం అన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. మొత్తం 8



అంశాలను ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. విభజన చట్టంలోని నిధుల పంపకం త్వరితగతిన చేయాలని కోరినట్టు వెల్లడించారు భట్టి. గత ప్రభుత్వం చేసిన అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయని, ప్రతినెలా జీతాలకంటే ఎక్కువగా అప్పులు, వాటి వడ్డీలు చెల్లించేందుకే పోతున్నాయని తెలిపారు. చెరువులు, కొండలను కాపాడాలనేదే తమ లక్ష్యమని, హైడ్రాకు ప్రజలు సహకరించాలని భట్టి కోరారు. చట్టం ప్రకారమే నిర్ణయాలు ఉంటాయన్నారు. లెక్కలతో సహా ఎన్ని చెరువులు కబ్జాకు గురి అయ్యాయో ప్రజల ముందు పెడతామని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు.



2లో.

## మూడు కీలక పథకాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

విదేశీ పర్యటన ముగించుకుని భారత్ తిరిగొచ్చిన ప్రధాని మోదీ

ఢిల్లీలో మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం

కీలక పథకాలపై చర్చ... ఆమోదం

## మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

### - వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దాలి

వరంగల్ ఆగస్టు 24,ప్రజావినికిడి:

వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయ సమావేశ మందిరంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అధికారులు, పలు శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి, మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు పలు మార్లు సమావేశాల ద్వారా సూచనలు అందించామని తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదించాలని సూచించారు. అందుకు అవసరమైన



భూముల సేకరణ చేపట్టాలని అన్నారు. ఇప్పటికే కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, అశ్విని కమీషనర్ కుడా వైస్ చైర్మన్, గౌతమ్ సిడీఏంఏ, హరిచందన, రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి, అజిత్ రెడ్డి, కుడా సీపీఓ, కాన్సలైటెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్ యూనివర్సిటీ పై ఫిర్యాదు...

### పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కేసు



2లో.

అనురాగ్ యూనివర్సిటీపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇరిగేషన్ శాఖ

చెరువును కబ్జా చేసి భారీ నిర్మాణం చేపట్టారని ఫిర్యాదు

# అక్రమ నిర్మాణమంటూ అనురాగ్ యూనివర్సిటీపై ఫిర్యాదు...




మేడ్చల్ ఆగస్టు 24,ప్రజావినికిడి: మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని అనురాగ్ యూనివర్సిటీపై ఇరిగేషన్ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేసింది. చెరువును కబ్జా చేసి బఫర్ జోన్ పరిధిలో భారీ నిర్మాణం చేపట్టారంటూ ఫిర్యాదులో పేర్కొంది. దీంతో అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ రెవెన్యూ పరిధిలోని నాడెం చెరువు బఫర్ జోన్‌లో 1.5 ఎకరాల భూమిని ఆక్రమించి అనురాగ్ ఇన్ స్టిట్యూషన్స్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపట్టిందంటూ ఇరిగేషన్ శాఖ ఏఈ పరమేశ్... పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఇప్పటికే విచారం వ్యక్తం చేశా

## మహిళా కమిషన్ ముందు హాజరైన కెటిఆర్



హైదరాబాద్, ఆగస్టు 24, ప్రజావినికిడి: తాను యథాలాపంగా చేసిన వ్యాఖ్యల పట్ల ఇప్పటికే విచారం వ్యక్తం చేశానని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. మహిళా కమిషన్ ముందు విచారణకు హాజరైన అనంతరం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు కమిషన్ కార్యాలయం వద్దకు వచ్చి రాజకీయం చేశారన్నారు. భారాస మహిళా నేతలపై దాడి చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించాలని విచారణకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలోని సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వసతి గృహాల్లో పిల్లల సమస్యలపై ప్రస్తావించినట్లు కేటీఆర్ తెలిపారు. అంతకుముందు విచారణ సందర్భంగా కేటీఆర్‌కు మహిళా కమిషన్ సభ్యులు రాఖీలు కట్టారు. మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చేందుకు ఈరోజు మహిళ కమిషన్ ముందు కేటీఆర్ హాజరయ్యారు. వివరణ ఇచ్చేందుకని ఆయన వస్తే.. మహిళా కమిషన్ సభ్యులు పోటీలు పడి మరీ రాఖీలు కట్టడం ఒకింత ఆశ్చర్యంగా అనిపించింది. విచారణకు పిలిచి కేటీఆర్‌కు రాఖీ కట్టి సోదర అనుబంధాన్ని మహిళా కమిషన్ సభ్యులు చాటుకున్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ విషయంలో మహిళలపై తాను చేసిన కామెంట్స్ యథాలాపంగా చేసినవేనని కేటీఆర్ వివరణ ఇచ్చారు. మహిళలంటే తనకు ఎంతో గౌరవం ఉందని చెప్పారు. రాష్ట్రంలో మహిళలపై ఇటీవల జరిగిన దాడులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ కోరారు. నెల 15వ తేదీన తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంలో మంత్రి సీతక్క ఆర్టీసీ ఉచిత ప్రయాణంపై కొంతమంది చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్, రికార్డింగ్ డాన్సులు చేసినా తాము ఏమంటామని అంటూ వ్యంగ్యంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున రచ్చ జరిగింది. హిళలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. మహిళల గురించి వివాదాస్పద కామెంట్స్ చేశారని మహిళా కమిషన్ సుమోటోగా స్వీకరించి నోటీస్ ఇచ్చింది. ఈ క్రమంలోనే ఇవాళ కేటీఆర్ మహిళ కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇచ్చారు. అయితే ఈ వ్యాఖ్యలపై ఇప్పటికే ఆయన క్షమాపణ చెప్పారు. యథాలాపంగా అన్నవే తప్పా మహిళలను అవమానించే ఉద్దేశం తనకు లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మూడు కీలక పథకాలకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

**విదేశీ పర్యటన ముగించుకుని భారత్ తిరిగొచ్చిన ప్రధాని మోదీ**

**ఢిల్లీలో మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం**

**కీలక పథకాలపై చర్చ... ఆమోదం**



ఢిల్లీ ఆగస్టు 24,ప్రజావినికిడి: పోలెండ్, ఉక్రెయిన్ దేశాల్లో పర్యటన ముగించుకుని ప్రధాని నరేంద్ర మోదీ భారత్ తిరిగొచ్చారు. ఇవాళ ఢిల్లీలో మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మూడు కీలక నిర్ణయాలకు క్యాబినెట్ ఆమోదం లభించింది. బయో ఈ-3 (బయోటెక్నాలజీ ఫర్ ఎకానమీ, ఎన్విరాన్ మెంట్, ఎంప్లాయిమెంట్), విజ్ఞాన్ ధార పథకం... 11, 12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్ షిప్ పథకానికి కేంద్ర మంత్రి మండలి పచ్చజెండా ఊపింది. క్యాబినెట్ భేటీపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. బయో మాన్యుఫ్యాక్చరింగ్ రంగానికి ఊతమిచ్చేందుకు కేంద్రం నూతనంగా బయో ఈ-3 కార్యాచరణను తీసుకువస్తోందని వివరించారు. త్వరలో బయో విప్లవం రానుందని, బయో సైన్స్ రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఇక... సైన్స్ అండ్ టెక్నాలజీ, రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్, ఆవిష్కరణలు, టెక్నాలజీ వృద్ధి వంటి విభాగాలను 'విజ్ఞాన్ ధార' పథకంలో సమ్మిళితం చేశారని అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. తద్వారా నిధుల వినియోగం, అనుబంధ పథకాలు, కార్యక్రమాల మధ్య సమన్వయం సులభతరమవుతుందని పేర్కొన్నారు. 11, 12వ తరగతి చదివే విద్యార్థులకు కొత్తగా ఇంటర్న్ షిప్ ఉంటుందని, దీనికి కేంద్రం ఆమోదం లభించిందని తెలిపారు.

ఈ మూడు పథకాలతో పాటు ఏకీకృత పింఛను విధానానికి కూడా కేంద్ర క్యాబినెట్ సమ్మతి లభించిందని వెల్లడించారు. ఉద్యోగులకు సామాజిక భద్రతను అందించే ఈ యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ద్వారా 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు.

# అక్రమ కట్టడాల్ని కూల్చాల్సిందే

హైదరాబాద్ ఆగస్టు 24,ప్రజావినికిడి: హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కమిషనర్ రంగనాథ్ వివరణ ఇచ్చారు. తుమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ కూడా ఒకటి అన్నారు. ఈ నిర్మాణాన్ని పూర్తిగా నేలమట్టం చేశామన్నారు. తుమ్మిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలోని అక్రమ నిర్మాణాలను అన్నింటినీ కూల్చివేసినట్లు తెలిపారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కలిసి కూల్చివేసినట్లు వెల్లడించారు. చెరువులోని ఎఫ్‌టీఎల్‌లో ఒక ఎకరా 12 గుంటల్లో... అలాగే బఫర్ జోన్‌లోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఈ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేవన్నారు. గతంలో అనుమతుల కోసం ప్రయత్నించినప్పటికీ... అనుమతులు రాలేదన్నారు. హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) ను ఏర్పాటు చేసింది. తాజాగా శనివారం హైడ్రా అధికారులు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ ను కూల్చివేశారు. చెరువును ఆక్రమించి కట్టారని, ఆమేరకు కట్టడాలను నేలమట్టం చేసింది.



మాదాపూర్ లో మొత్తం పది ఎకరాల విస్తీర్ణంలో హీరో నాగార్జున, నల్ల ప్రీతమ్ రెడ్డి సంయుక్తంగా ఎన్ కన్వెన్షన్ ను నిర్మించారు. దీనిపై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. చెరువు స్థలాన్ని కబ్జా చేసి కట్టారని చాలా మంది విమర్శించారు. ఈ పదెకరాలలో 1.12 ఎకరాలు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్ టీఎల్) పరిధిలో, మరో 2 ఎకరాలు బఫర్ జోన్ లో ఉన్నాయని అధికారులు కూడా గుర్తించారు. దీంతో హైడ్రా అధికారులు తాజాగా ఈ కట్టడాన్ని కూల్చివేశారు.

### ఏంటీ ఫుల్ ట్యాంక్ లెవల్..?

వర్షాకాలంలో చెరువులు, కుంటలు నిండుగా ఉంటాయి. నీటితో నిండిన ఈ ప్రాంతం మొత్తాన్ని ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్ టీఎల్) అంటారు. అన్ని కాలాల్లోనూ నీరు ఈ ఫుల్ ట్యాంక్ లెవల్ ఉండదు. వేసవిలో నీరు తగ్గి ఖాళీ జాగా బయటపడుతుంది. అయినా అదంతా చెరువుకు చెందిన ప్రాంతమే. ఫుల్ ట్యాంక్ లెవల్ ఉన్నపుడు నీరు ఎక్కడి వరకైతే ఉంటుందో అక్కడి వరకు ఎలాంటి నిర్మాణం చేపట్టకూడదు.

ఎఫ్ టీఎల్ ప్రాంతంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదనేది రూల్. దీనిని అతిక్రమించి కట్టిన నిర్మాణాల విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ ఎఫ్ టీఎల్ పరిధిలో పట్టా కలిగిన సాగు భూమి ఉంటే.. నీళ్లు లేని సమయంలో సదరు పట్టాదారు తన భూమిలో పంటలు పండించుకోవచ్చు. నీళ్లతో నిండినపుడు మాత్రం ఎలాంటి హక్కు ఉండదు. ఏ పని చేయడానికి వీలు లేదు.

### బఫర్ జోన్ అంటే..?


ప్రతి నీటి వనరును, విస్తీర్ణం ఆధారంగా బఫర్‌జోన్ నిర్ధారిస్తారు. 25 హెక్టార్లు, అంతకుమించి విస్తీర్ణంలో ఉన్న చెరువు, జలాశయాలు బఫర్‌జోన్ నిర్ధారణకు 30 మీటర్లను ప్రామాణికంగా తీసుకుంటారు. జంట జలాశయాల పరిధి చుట్టూ ఎఫ్‌టీఎల్‌ను ఆనుకొని 30 మీటర్లు (వంద ఫీట్లు) బఫర్‌జోన్‌గా ఉంది. ఇక్కడ సాగు సంబంధిత కార్యకలాపాలు మాత్రమే చేపట్టాలి. ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణాలు చేపట్టవద్దనే స్పష్టమైన నిబంధన ఉంది.

# పూర్తిస్థాయిలో 2లక్షలు మాఫీ చేయాలి

## ఆర్మూర్‌లో రైతుల మహాధర్నా

నిజామాబాద్, ఆగస్టు 24,ప్రజావినికిడి: ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణాలు మాఫీచేయాలని డిమాండ్ చేస్తూ ఇందూరు రైతాంగం పోరుబాట పట్టింది. ఇచ్చిన మాట ప్రకారం ఆంక్షలు లేకుండా రుణాలు

మాఫీ చేయాలంటూ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నారు. రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మామిడిపల్లి రోడ్డుపై బైఠాయించారు. ఎలాంటి షరతులు లేకుండా ఏకకాలంలో రూ.2 లక్షలు రుణమాఫీ మాఫీచేయాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే ఎకరానికి రూ.7500 చొప్పున రైతు భరోసా నిధులు విడుదల చేయాలన్నారు. రైతు జేఏసీ నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్ఎస్, బీజేపీ, వామపక్షాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. కాగా, మహాధర్నా




నేపథ్యంలో ఆర్మూర్ పట్టణంలో పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించారు. బీఆర్ఎస్‌తోపాటు విపక్షాలకు నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. రైతులు మామిడిపల్లికి రాకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు. రైతులు రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నెల 25 వరకు ఆర్మూర్, బాల్కొండ సెగ్మెంట్లలో ఆంక్షలు విధించారు.

ఆర్మూర్ ధర్నాకు భారీగా రైతులు సతరలివచ్చారు. బిఆర్ఎస్ నేతలు జీవన్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, వేముల ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ప్రజలకు ఆశలు చూపి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, రైతుబంధు డబ్బులనే రుణమాఫీకి వాడారని, అయినా సంపూర్ణంగా మాఫీ చేయలేదని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు రైతులంతా బ్యాంకులకు వెళ్లి రుణాలు తీసుకోవాలని, అందరికీ మాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పుడేమో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.రైతుధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడారు. అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కారుకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. రైతు రుణమాఫీకి ఏడున్నర వేలు కోట్లు మాత్రమే విడుదలయ్యాయని, అవి కూడా రైతుబంధు డబ్బులేనని తెలిపారు. రుణమాఫీ విషయంలో సీఎం సంపూర్ణంగా చేశామని చెబితే, ఒక మంత్రి ఏడున్నర వేల కోట్లు అయ్యాయని చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# దేశవ్యాప్తంగా సైబర్ నేరాలతో దోపిడీ

హైదరాబాద్, ఆగస్టు 24,ప్రజావినికిడి: దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ ప్రజల నుంచి కోట్లు కొల్లగొట్టిన 36మంది సైబర్ క్రిమినల్స్‌ని అరెస్టు చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏడు బృందాలుగా విడిపోయిన సైబర్ క్రైమ్ పోలీసులు.. నిందితులను ప్రత్యేక ఆపరేషన్ ద్వారా గుజరాత్‌లో అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. వీరంతా అక్కడ్నుంచే అమాయకులను అధిక లాభాల పేరిట మోసం చేస్తున్నట్లు సీపీ పేర్కొన్నారు. దీంతో వల పన్ని నిందితులను అరెస్టు చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ 36మంది నిందితులపై సుమారు వెయ్యి కేసులు ఉన్నాయి. తెలంగాణ వ్యాప్తంగా వీరిపై సుమారు 150కేసులు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్ పరిధిలో 20కేసులు నమోదు అయ్యాయి. ఈ 20 కేసుల్లోనే వీరు సుమారు రూ.12కోట్లకు పైగా ఫ్రాడ్ చేశారు. వీరు దోచుకున్న నగదులో ఇప్పటికే రూ. 4.4 కోట్లు ఫ్రీజ్ చేశాం. ఫ్రీజ్ చేసిన డబ్బులో రూ.1.5కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాం. వీరిని అరెస్టు చేసిన సమయంలో నిందితుల నుంచి రూ.38లక్షలు, బంగారం, ల్యాప్ ట్యాప్స్, బ్యాంక్ చెక్ బుక్స్, పాస్ బుక్స్ సీజ్ చేశాం. సెల్ కంపెనీలకు చెందిన నకిలీ స్టాంపులనూ సీజ్ చేశాం. హైదరాబాద్ నగరంలో ట్రేడింగ్ పేరిట మోసాలు చేసిన ముగ్గురిని అరెస్టు చేశాం. కనాని, నికుంజ్ సహా కిషోర్ భాయ్ అనే చా÷-టర్డ÷డ్ అకౌంటెంట్‌ని అదుపులోకి తీసుకున్నాం. ముందుగా నిందితులు మోతీలాల్ ఓస్వాల్ సెక్యూరిటీ పేరుతో టెలిగ్రాంలో లింక్ సెండ్ చేస్తారు. అందులో ఇన్వెస్ట్మెంట్, ట్రేడింగ్ చేస్తే లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేస్తు?న్నారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని ట్రేడింగ్ పేరుతో నమ్మించి రూ.61లక్షలు కాజేశారు. బాధితుడు డబ్బులు పంపిన అకౌంట్ ఆధారంగా దర్యాప్తు చేశాం. ఈ ముగ్గురిపై 142ఫిర్యాదులు ఔఅఖీఖలో నమోదు అయినట్లు గుర్తించాం. వీరిని అరెస్టు చేసి మొబైల్, బ్యాంక్ డెబిట్ కార్డ్స్, పాస్ బుక్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో కేసులో నిందితులు ఫెడ్ ఎక్స్ పేరిట మోసాలకు పాల్పడ్డారు. ఈ మోసంలో బాధితులను రకరకాలుగా బెదిరించి డబ్బులు వసూలు చేశారు. నగరానికి చెందిన వృద్ధురాలైన డాక్టర్‌ని నిందితులు మోసం చేశారు. మనీ ల్యాండరింగ్ కేసు నమోదు చేశామంటూ ఆమెకు ఫోన్ చేసి బెదిరించారు. విచారణకు రావాలని ఫేక్ ఎఫ్ఐఆర్, నకిలీ ఆర్బీఐ లెటర్, సీబీఐ లెటర్లు పంపించారు. అరెస్టు కాకుండా ఉండాలంటే అడిగినంత డబ్బు పంపాలంటూ భయపెట్టారు. దీంతో ఆమె రూ.1.6కోట్లు నిందితుల ఖాతాకు పంపారు. మోసపోయానని తెలుసుకుని ఫిర్యాదు చేశారు. జులైలో నమోదైన ఈ కేసులో ఇద్దరిని అరెస్టు చేశాం. సాగర్ ప్రజాపతి, నాథో భాయ్ అరెస్టు కాగా.. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. వీరి నుంచి రూ.10లక్షలు, పాస్ బుక్‌లు, నకిలీ షెల్ కంపెనీల స్టాంపులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో ఇన్వెస్ట్మెంట్ పేరుతో కేటుగాళ్లు మోసానికి తెరతీశారు. తాము చెప్పినట్టు పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని నమ్మించి కోట్లు కాజేశారు. ముందుగా ఆరు, ఏడు సార్లు కొంత లాభాలు ఇచ్చి ఆపై పెద్ద మొత్తంలో డబ్బులు పెట్టగానే బాధితుడిని మోసం చేశారు. ఈ కేసులో రామ్ కోటికి చెందిన వ్యాపారి నుంచి ఏకంగా రూ.2కోట్లు కొట్టేశారు. ఈ కేసులో గుజరాత్‌కు చెందిన ముగ్గురిని అరెస్ట్ చేశాం' అని తెలిపారు.

# నక్సలిజంపై పోరాటం చివరి దశకు చేరుకుంది: అమిత్ షా

**ఛత్తీస్ గఢ్ లో అంతర్రాష్ట్ర సమన్వయ భేటీ**

**హాజరైన ఛత్తీస్ గఢ్ సీఎం, పొరుగు రాష్ట్రాల సీఎస్ లు, డీజీపీలు**

**2026 నాటికి నక్సలిజం నుంచి దేశానికి విముక్తి కలుగుతుందన్న అమిత్ షా**

ఆగస్టు 24,ప్రజావినికిడి: ఛత్తీస్ గఢ్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అధ్యక్షతన అంతర్రాష్ట్ర సమన్వయ భేటీ జరిగింది.




ఈ కీలక సమావేశంలో ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి, పొరుగు రాష్ట్రాల సీఎస్ లు, డీజీపీలు పాల్గొన్నారు. ఈ భేటీలో అమిత్ షా మాట్లాడుతూ, నక్సల్ ప్రభావిత రాష్ట్రాల్లో మౌలిక సౌకర్యాల కల్పన, ఎదురవుతున్న సవాళ్లపై చర్చించామని వెల్లడించారు. దేశంలో నక్సలిజంపై పోరాటం చివరి దశకు చేరుకుందని తెలిపారు. 2026 నాటికి దేశానికి నక్సలిజం నుంచి విముక్తి కల్పిస్తామని పేర్కొన్నారు. నక్సలిజాన్ని ఎదుర్కొనేందుకు సరైన వ్యూహంతో ముందుకెళుతున్నామని చెప్పారు.

నక్సలిజం వల్ల గత 10 సంవత్సరాలలో 6,617 మంది భద్రతా సిబ్బంది, పౌరులు ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా వివరించారు. ఇటీవల కాలంలో భద్రతా సిబ్బంది, పౌరుల మరణాలు 70 శాతం వరకు తగ్గాయని అన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 25 ఆగష్టు 2024

# బీసీలు రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలి

## ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్



అనంతగిరి ఆగస్టు 24,ప్రజావినికిడి:
బీసీలు రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బచ్చురాజ్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల కేంద్రంలో జరిగిన బీసీ సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు 23% రిజర్వేషన్లే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అందువల్లనే బీసీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం వలన అధికారంలోకి వచ్చిందని చెప్పారు. అప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ రిజర్వేషన్ల కోసం బీసీలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్పొరేషన్ మంత్రి పదవులతోపాటు బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని అన్నారు. మండలానికి ఒక గురుకులం ఏర్పాటు చేయాలని తెలిపారు. దాంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన విద్యార్థులు నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాల భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు బచ్చురాజ్యం, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్, బీసీ నాయకులు మేక నాగేశ్వరరావు, సతీష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు





హైదరాబాద్, ఆగస్టు 24,ప్రజావినికిడి:
రాష్ట్రంలో హైడ్రా పేరుతో హైడ్రామా నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని ఆరోపించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'హైడ్రామాకు భాగ్యనగరం కేరాఫ్‌గా మారింది. నిర్మాణాలు కట్టుకోవడానికి అనుమతులు ఇచ్చిన వారే నేడు అక్రమ కట్టడాలని కూల్చేస్తూ డ్రామాలాడుతున్నారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారు? విద్యుత్, నీరు, రోడ్ల సదుపాయాలు ఎలా కల్పించారు? ఇప్పుడు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందే. ప్రభుత్వం తీసుకున్న ఏ నిర్ణయమైనా అందరికీ సమానంగా వర్తింపజేయాలి. ఇష్టం వచ్చినట్లు చేస్తామనడం సరికాదు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై కూడా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ చెబుతోందని.. అదే నిజం అయితే ముందు బీఆర్ఎస్ నేతలు ఆక్రమించి కట్టిన భవనాలను కూల్చివేయాలంటూ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫామ్ హౌస్‌లు కూల్చడానికి ఎందుకు వెనకాడుతున్నారో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి భయపడుతున్నారని ఎంపీ రఘునందన్ విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కబ్జాలు పెరిగాయని, కేసీఆర్ హయాంలో ఆక్రమణలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ÷ఎందుగా జన్వాడలో కేటీఆర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫామ్ హౌస్ కూల్చి వేయాలంటూ ఆయన కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కబ్జాలు చేసిన నేతలపై కేసులు పెట్టామని అధికార పార్టీ నేతలు చెప్తున్నారని, అదే నిజమైతే వారిని ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎంపీ ప్రశ్నించారు.

# ఆర్టీసీలో త్వరలోనే ఉద్యోగ నియామకాలు

## త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు

### ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి పొన్నం




హైదరాబాద్, ఆగస్టు 24,ప్రజావినికిడి:
ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు చేపడుతామని, తర్వలోనే 3035 ఉద్యోగాలను కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కళాభవన్ లో టీజీఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగి మరణిస్తే రూ. కోటి బీమా ఇచ్చేలా ఎంవోయూ చేసుకుంటుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు రానివ్వకుండా, ప్రభుత్వం త్వరలోనే నూతన బస్సులు కొనుగోలు చేస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రజలకు అందించడంలో ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత ఆర్టీసీకి పూర్వవైభవం వచ్చిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు ఆర్టీసీని పట్టించుకోలేదన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల్లో పోటీతత్వం రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇటీవల ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ ఎం సంపత్ కుటుంబానికి రూ.కోటి ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఆ తర్వాత ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో సంస్థకు అదృష్టలక్ష్మి వచ్చిందన్నారు. కొత్త బస్సులు కొంటున్నామని.. త్వరలోనే నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకాలంలో ముందస్తుగా దృష్టిలో పెట్టుకొని బస్సులు, రెండోసారి నియామకాలు చేపడుతున్నామన్నారు. 259వ రోజు 81 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, రూ.2750 కోట్ల విలువైన ప్రయాణాన్ని తెలంగాణ అక్కాచె÷-లెల్లెలకు అందించామన్నారు. వ్యక్తిగతంగా డ్రైవర్, కండక్టర్, అధికారిగా, మంత్రిగా ఇది సంతృప్తి ఇచ్చే అంశమన్నారు. ఇంటర్నల్ ట్రాన్స్పరెన్సీని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. అత్యున్నంగా పని చేసిన వారికి అవార్డులు ఇస్తూ సన్మానం చేసుకుంటున్నామని.. మిగతా వారికి అవార్డులు పొందాలని పోటీతత్వం రావాలన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్‌లో ఎలాంటి రిమార్క్ లేని డ్రైవర్లను జోనల్ వారీగా సన్మానం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరుఫున ఆర్థిక పరమైన అంశాలు ఉన్నపటికీ కార్మికుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయి నుంచి ఆలోచిస్తున్నామన్నారు. బాండ్స్ రూ.80కోట్ల పెమెంట్స్ జరిగాయని.. రూ.200కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. దానికి నిధులు తీసుకొచి.. చెల్లించే బాధ్యత మాదన్నారు. రాఖీ పండగ రోజున 17 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దాంతో రికార్డు స్థాయిలో రూ.14.90 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రికార్డు స్థాయిలో 64 లక్షల మంది ప్రయాణం చేశారన్నారు. ఇది సిబ్బంది కృషితోనే జరిగిందన్నారు. ఆర్టీసీలో ఉద్యోగి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే రూ.కోటి బీమా ఇచ్చేలా యూనియన్ బ్యాంక్‌తో ఎంవోయూ చేసుకున్నామన్నారు. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ. ఉద్యోగులు బాధ్యత పనిచేసి, ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంత రం ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను అందజేశారు.

# వయనాడ్ బాధితులకు సీతక్క పరామర్శ

## 20లక్షల చెక్కు స్థానిక ఎమ్మెల్యేకు అందచేత

హైదరాబాద్, ఆగస్టు 24,ప్రజావినికిడి:

ఆపదలో ఉన్నామంటే నేనున్నాంటూ ఆదుకునే మంత్రి సీతక్క మరోసారి తన మంచి మనస్సును చాటుకున్నారు. ఇటీవల ప్రకతి భీభత్సానికి అతలాకుతలమైన కేరళ రాష్ట్రంలోని వయనాడ్ బాధితులకు ఆమె ఆర్థిక సహాయం చేశారు. వయనాడ్ జిల్లాలో శనివారం మంత్రి సీతక్క పర్యటించారు. ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్‌తో కలిసి ఆమె ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధిత కుటుంబాలను ఆదుకోవడం కోసం ఆమె సేకరించిన రూ.20 లక్షల చెక్‌ను స్థానిక ఎమ్మెల్యే టి సిద్దికికి అందించారు. చెక్?తో పాటు దుస్తులు, నిత్యావసర వస్తువులను బాధితులకు అందజేశారు. కొండచరియల కింద పడి గుర్తు పట్టలేనంతగా మారిపోయిన వందల మృతదేహాలను సాముహిక ఖననం చేసిన ముండక్కై స్మశాన వాటికలో మృతులకు సీతక్క శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కొందరు మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కాగా, ఇటీవల వయనాడ్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకృతి విలయతాండవం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, వరదలు పలు ప్రాంతాలను ముంచెత్తగా.. కొండ చరియలు విరిగిపడి కొన్ని గ్రామాలకు గ్రామాలే నేలమట్టం అయ్యాయి. ఈ విషాద ఘటనలో దాదాపు 400 మందికి పైగా మృతి చెందగా.. వెయి మందికి పైగా గాయాలపాలయ్యారు. ప్రకృతి భీభత్సం వల్ల కొన్ని వందల కుటుంబాల గూళ్లు చెదిరిపోయాయి.

# హైదరాబాద్‌లో ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మందకృష్ణ మాదిగ




హైదరాబాద్, ఆగస్టు 24,ప్రజావినికిడి:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కలిశారు. హైదరాబాద్‌లోని ఏపీ సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మందకృష్ణకు శాలువా కప్పి చంద్రబాబు సత్కరించారు. ఇటీవల సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన నేపథ్యంలో మందకృష్ణ పలువురు ముఖ్య నేతలను కలుస్తున్నారు.రెండు రోజుల క్రితం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు తదితరులు ఉన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ఆయన రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# మెట్రో పెయిడ్ పార్కింగ్‌పై వెనకడుగు

## మహాధర్నా పిలుపుతో దిగివచ్చిన యాజమాన్యం



హైదరాబాద్, ఆగస్టు 24,ప్రజావినికిడి:
మెట్రో స్టేషన్ల దగ్గర పెయిడ్ పార్కింగ్ అమలుపై ఇటీవలే మెట్రో కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అమల్లో ఉన్న ఫ్రీ పార్కింగ్ ను ఎత్తేసి సెప్టెంబర్ 1నుండి పెయిడ్ పార్కింగ్ అమలు చేయనున్నట్లు ప్రకటించింది. మెట్రో అధికారుల నిర్ణయంపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైంది. మెట్రోస్టేషన్ల వద్ద పెయిడ్ పార్కింగ్ అమలు చేయడంపై మెట్రో అధికారులు మరోసారి వెనక్కి తగ్గారు. పెయిడ్ పార్కింగ్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 25న మహాధర్నాకు పిలుపునిచ్చారు మెట్రో ప్రయాణికులు. ఈ క్రమంలో పెయిడ్ పార్కింగ్ నిర్ణయంపై మెట్రో అధికారులు వెనక్కి తగ్గారు.ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు పెయిడ్ పార్కింగ్ అమలును వాయిదా వేస్తున్నట్లు, తదుపరి నిర్ణయం త్వరలోనే ప్రకటిస్తామని ఎల్ అండ్ టీ మెట్రో ప్రకటించింది.

# కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి రోజా..





ప్రజావినికిడి, (ఎల్బీనగర్):
సినీ నటి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి రోజా శనివారంరోజు కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు.

# రూ.2వేల కోట్లతో ది స్క్వేర్ ప్రాజెక్టు

## ఐరా రియాల్టీ వెల్లడి



హైదరాబాద్ :ఐరా రియాల్టీ కొత్తగా ఆదిబాట్లలో ది స్క్వేర్ పేరుతో విల్లా ప్రాజెక్టును చేపడుతోంది. దీన్ని శనివారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు.13.5 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ 3700 చదరపు అడుగుల విస్తీర్ణంతో విశాలమైన 131 యూనిట్ల 4బిహెచ్కె విల్లాలను కలిగి ఉందని ఐరా రియాల్టీ ఛైర్మన్ నర్సిరెడ్డి తెలిపారు. ప్రతి విల్లాలో ఇంటి ఆటోమేషన్, ల్యాండ్స్కేప్డ్ గార్డెన్లు, చెట్లతో కప్పబడిన మార్గాలు, ప్రశాంతమైన, అధునాతన జీవన వాతావరణంతో వీటిని అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు విలువ రూ.2000 కోట్లుగా ఉంటుందన్నారు.



# నాగేశ్వర్ నగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కొత్తపేట):
శనివారం రోజు కొత్తపేట డివిజన్ నాగేశ్వర్ నగర్ కాలనీ స్థానికులతో కలిసి కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ కాలనీలో వున్నటువంటి డ్రైనేజీ లైన్ సమస్యలను కాలనీ వాసులు కార్పొరేటర్ కు వివరించారు. అనంతరం వారు సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులను సంప్రదించారు,డ్రైనేజ్ లైన్ సమస్యను పరిశీలించి సమస్య లేకుండా చూడాలని కోరారు.అనంతరం రోడ్డు సమస్యలు, విద్యుత్ స్థంభాల సమస్యలు, శానిటైజేషన్ తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం కాలనీలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు తెలియజేశారు.ఈ పర్యటనలో కాలనీ అధ్యక్షుడు రామ్ నాథ్ రెడ్డి, విజయ్ భాస్కర్, ప్రసాద్,రాజేశ్వర్ రెడ్డి, విశ్వేశ్వర్ రావు, నాగరాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో

# ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన..

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): ఆగస్టు 24:రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్లలో 9 కోట్ల 13 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు. కిస్మత్ పూర్,దర్గా అభ్యుదయ,నగర్ పిఎన్టి కాలనీ,ద్వారకా నగర్,మల్లికార్జున కాలనీ,చండిక నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణానికి,యు జి డి,సిసిరోడ్డు, బిటి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ దినదిన అభివృద్ధి చెందుతుందని అభివృద్ధికి తగినట్లు అంచెలంచలుగా ప్రాధాన్యత క్రమాన్ని బట్టి పనులు పూర్తవుతాయని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ అభివృద్ధి చేయడం లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు.మున్సిపల్ కు అధిక నిధులు మంజూరు చేసి మున్సిపల్ ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బండ్లగూడ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు,కమిషనర్ మున్సిపల్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# జైపూరి కాలనీకి మెట్రో డీలక్స్ బస్సు సౌకర్యం..

### కాలనీవాసులు సంతోషం వ్యక్తం..




ప్రజావినికిడి,(నాగోల్):
శనివారం రోజు ఉదయం 10 గంటలకి బండ్లగూడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ను జైపురి కాలనీ చౌరస్తాలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. 72జె షోరూమ్ నుండి జైపూరి కాలనీకి వేయడం జరిగిందిజైపూరి కాలనీలో మొదటిసారి కొత్త మెట్రో డీలక్స్ బస్సు ఆర్టీసీ అధికారులు వేయడం జరిగినది. కావున జై పూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల యాదగిరి ఆ బస్సుకి పూజలు చేసి,డ్రైవర్ అలాగే కండక్టర్ కు శాలువాలతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్.పగిడిమర్రి శంకర్వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాహుల్ జైంట్ సెక్రెటరీ అశోక్ ఆర్గనైజర్ యాదిలాలు, క్యాషియర్ రాజు, దుబాయ్ నర్సింగ్, రామ్ రెడ్డి,నెట్వర్క్ ఆపరేటర్ రెడ్డి, నువ్వుల బండ ప్రెసిడెంట్ మురళి గౌడ్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ను కలిసిన సానిటైజేషన్ డిఈ చందన..!!



ప్రజావినికిడి,(కొత్తపేట):
కొత్తపేట డివిజన్ కి నూతనంగా సానిటైజేషన్ డి ఈ గా వచ్చిన చందన శనివారం రోజు కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి కాలనీలలో శానిటైజేషన్ శుభ్రతకొరకు చొరవ తీసుకోవాలని,కొత్తపేట డివిజన్ని క్లీన్ %ఢ% గ్రీన్ గా తీర్చిదిద్దేందుకు సహకరించవలసినదిగా కోరారు.?

# ఈటెల రాజేందర్ ని కలిసిన చింతల సురేందర్ యాదవ్..



ప్రజావినికిడి,(నాగోల్):
శనివారం రోజు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని శామీర్ పెట్ లో వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన చింతల సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా సురేందర్ యాదవ్ మాట్లాడుతూ,నాగోల్ డివిజన్ లోని శ్రీనివాస కాలనీ లో రోడ్లు అలాగే డ్రైనేజీ సమస్యల గురించి అలాగే నాగోల్ డివిజన్ లో పలు ప్రధాన సమస్యల గురించి ఎంపీ ఈటల రాజేందర్ కు తెలిపారు.తొందరగా నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది.అనంతరం వారికి వినతి పత్రం అందజేశారు వారు సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## గండిపేట్ లో అక్రమ నిర్మాణాలపై

# ఉక్కు పాదం....

### జెసిబిల సహాయంతో నేలమట్టం చేసిన అధికారులు...

### నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి...

### టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగస్టు 24: రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపల్ పరిధిలో గండిపేట్ లో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల ఉక్కు పాదం మోపారు.గండిపేటలో రోడ్డుకు ఆనుకొని నిర్మించిన

సర్వే నెంబర్ 60 61లో నిర్మించిన నిర్మాణాలను నాలుగు జెసిబిల సహాయంతో అధికారులు నేల మట్టం చేశారు.కూల్చివేతల దగ్గరికి ఎవరిని రానివ్వకుండా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరిగిన సహించేది లేదని అక్రమ నిర్మాణాలు జరుగుతే వెంటనే కూల్చి వేయడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. ఎలాంటి అక్రమ నిర్మాణాలు ఉన్న అనుమతులు తీసుకోవాలని మున్సిపల్ అనుమాతులు తీసుకున్న తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని లేని పక్షంలో చర్యలు చేపట్టి కూల్చి వేయడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక,శానిటేషన్ ఇన్స్పెక్టర్ లచ్చిరాం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్..

### చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగస్టు 24: రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ ఆయన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామానికి చెందిన ్రమునుగాల మాధవి 45000/-్రఘంటసాల గోపీ 28500/-్రబక్క అర్జున్ 13500/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌదర్ గూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, కమ్మదనం వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధుబన్ కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించిన.. రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి..





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగస్టు 24, రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మధుబన్ కాలనీ చౌరస్తా లో అభివృద్ధి పనులలో భాగంగా 30 లక్షల పైగా రూపాలయ నిధులొతో పార్క్ పనులను శాంక్షన్ చేయించడం జరిగింది. జిహెచ్ఎంసి పార్క్ పనులను,ప్రహరీ గోడ పనులను రాజేంద్ర నగర్ నియోజక వర్గ కంటెస్టెట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు పార్టీ నాయకులతో కలిసి పనులను ప్రారంభించడం జరిగింది.అదే విధంగా పార్క్ లోని మౌలిక సదుపాయాల కొసం అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులూ తలెత్తకుండా పనులలో లోపాలు లేకుండా అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ,పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని ఆయన అధికారులను ఆదేశించడం జరిగింది.డివిజన్ గ్రేటర్ హైదరాబాద్ లోనే అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చి దిద్దడానికి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.పార్క్ ను ఏర్పాటు చేస్తున్న కార్పొరేటర్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ,బస్తీ వాసులు,స్థానికులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా పార్కును తీర్చి దిద్ది అందుబాటులోకి తీసుకో వస్థానన్ని తెలియజేయడం జరిగింది.పార్కును ప్రజలందరూ ఆరోగ్య పరంగా ప్రజలకు పార్క్ అవసరం అన్ని విధాలుగా ఉపయోగించుకోవాలని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఇంకా పార్కు కు సంబంధించిన ఫుట్ పత్,గానీ స్ట్రీట్ లైట్స్ పార్కు సుందరీకరణ పనులను అన్ని విధాలుగా పూర్తి అయ్యే విధంగా కృషి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి,నరసింహ రెడ్డి, ఎల్ వి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,ప్రభావతీ , భూపతి రెడ్డి,కృష్ణ రెడ్డి, చందు నాయక్, పాండు రంగా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ భాను,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613




# ఘనంగా జమాల్పూర్ చందు జన్మదిన వేడుకలు..

## హాజరైన ప్రముఖులు, అభిమానులు, స్నేహితులు..

ప్రజావినికిడి,(షాద్ నగర్):

షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జమాల్పూర్ చందు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.నాగులపల్లి లోని ఎన్ హెచ్ 44 రిసార్ట్స్ లో జరిగిన జన్మదిన వేడుకలకు షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు కేపీ, లక్కాకుల రమేష్ కుమార్,రాఘవేందర్ గౌడ్,అరుణ్ కుమార్, నరేందర్ తదితరులు హాజరయ్యారు.అదే విధంగా కాంగ్రెస్ యువ నాయకులు నాగరాజు సీపీఆర్,బాలరాజు, ఈశ్వర్,జాంగారి రవి, జంగయ్య,వెంకటేష్, యాదగిరి,విష్ణు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మిత్ర బృందం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ జన్మ దిన వేడుకలకు పలువురు యువ నాయకులు కార్యకర్తలు ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# డిసెంబర్ 1వ తేదీ నుంచి రాజధాని నిర్మాణ పనులు

**ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతి**

**నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి**

**రాజధాని నిర్మాణానికి రూ.60వేల కోట్ల ఖర్చు**

**క్రెడాయ్ సౌత్‌కాన్ 2024 కార్యక్రమంలో మంత్రి నారాయణ**



అమరావతి,ఆగస్టు 24,ప్రజావినికిడి:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై ఏపీ మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.నాలుగేళ్లలోనే రాజధాని నిర్మాణానికి పూర్తి చేస్తామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. డిసెంబర్ 1వ తేదీ నుంచి అమరావతి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని వెల్లడించారు. అభివృద్ధిని ఒక్కచోటే పరిమితం చేయడం తమ ప్రభుత్వం ఉద్దేశం కాదని మంత్రి నారాయణ తెలిపారు. రాజధానితో పాటు 26 జిల్లాలను కూడా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.60వేల కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. కృష్ణా జిల్లా కంకిపాడులో జరిగిన క్రెడాయ్ సౌత్ కాన్ 2024 కార్యక్రమానికి మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధ్యమైనంత తొందరగా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వచ్చే నెల మొదటివారంలో ఐఐటీ నిపుణుల కమిటీ నివేదిక అందుతుందని నారాయణ చెప్పారు. నివేదిక వచ్చిన తర్వాత కొత్తగా టెండర్లు పిలుస్తామని తెలిపారు. పాత టెండర్లను క్లోజ్ చేస్తున్నామని పేర్కొన్నారు. అమరావతి నిర్మాణం అంచనాలు పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో 41వేల కోట్లకు టెండర్లు పిలిచామని తెలిపారు. ఇప్పుడు 60వేల కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. సాధ్యమైనంత తొందరగా రాజధాని పనులు పూర్తిచేస్తామని స్పష్టత ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజధాని అమరావతిపై ఏపీ సీఎం చంద్రబాబు ఫోకస్ పెట్టారు. అధికారం చేపట్టిన వెంటనే అమరావతిలో పర్యటించిన ఆయన.. రాజధాని నిర్మాణం దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అక్కడ జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా చేపట్టారు.కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్ -2024 ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బిల్డర్లు హాజరయ్యారు. సౌత్ కాన్‌కు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ వచ్చారు. నిర్మాణ రంగం అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. బిల్డర్లకు అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్ శాఖతో అన్ని శాఖల సాఫ్ట్‌వేర్‌లను అనుసంధిస్తామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుందని వెల్లడించారు.

# కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెన్షన్ గ్యారంటీ

దిల్లీ: ఆగస్టు 24,ప్రజావినికిడి:

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. భాగస్వామ్య పెన్షన్ పథకం (సీపీఎస్) స్థానంలో కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) అమలు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల కనీసం 25 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు వేతనంలో 50 శాతం పెన్షన్ రానుంది. మిగిలిన వారికి సర్వీసును బట్టి పెన్షన్ వర్తిస్తుంది. కనీస పెన్షన్ రావాలంటే 10 ఏళ్ల సర్వీసు పూర్తి చేసి ఉండాలి. భాగస్వామ్య పెన్షన్ పథకంలో భాగంగా నేషనల్ పెన్షన్ సిస్టంలో (ఎన్‌పీఎస్) చేరిన 23 లక్షల మంది ఉద్యోగులకు ఈ కొత్త పథకం వర్తించనుంది. 2004 ఏప్రిల్ 1 తర్వాత సర్వీసులో చేరిన ఉద్యోగులకు ప్రస్తుతం ఎన్‌పీఎస్ వర్తిస్తోంది. వీరందరూ యూపీఎస్ పరిధిలోకి రానున్నారు. ప్రస్తుతం ఎన్‌పీఎస్‌లో ఉద్యోగి జమచేసే చందా ఆధారంగా పెన్షన్ వస్తోంది. అంతకు ముందు చందాతో సంబంధం లేకుండా వేతనంలో 50శాతం వరకూ పెన్షన్ వచ్చేది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ యూపీఎస్ విధానానికి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత వివరాలను కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

ఎన్‌పీఎస్ చందాదారులంతా యూపీఎస్‌లోకి మారవచ్చు. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి (2025 ఏప్రిల్ 1 నుంచి) యూపీఎస్ అమల్లోకి వస్తుంది.

23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు యూపీఎస్‌తో ప్రయోజనం చేకూరుతుందని, రాష్ట్ర ప్రభుత్వాలూ ఇందులో చేరాలని భావిస్తే 90 లక్షల మందికి లాభం కలుగుతుందని మంత్రి తెలిపారు.

### ఇదీ యూపీఎస్..

50%.. పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న మూల వేతన (బేసిక్) సగటులో సగం పెన్షన్‌గా అందుతుంది.

25 ఏళ్లు.. సగం పెన్షన్‌గా అందుకోవాలంటే ఉండాల్సిన కనీస సర్వీసు.

60%.. పెన్షన్‌దారు మరణించాక వారి భాగస్వామికి పెన్షన్‌లో అందే శాతం.

రూ.10,000.. ఉద్యోగికి అందించే కనీస పెన్షన్.

10 ఏళ్లు.. పెన్షన్‌కు అర్హత సాధించాలంటే కావాల్సిన కనీస సర్వీసు.

### ఇతర ప్రయోజనాలు

ద్రవ్యోల్బణ సూచీ లెక్క ఇదీ.. గ్యారంటీ పెన్షన్, గ్యారంటీ కుటుంబ పెన్షన్, గ్యారంటీ కనీస పెన్షన్‌కు కరవు పరిహారాన్ని (డియర్‌నెస్ రిలీఫ్- డీఆర్) పారిశ్రామిక కార్మికులకు వర్తింపజేసే అఖిల భారత వినియోగ ధరల సూచీ (ఏఐసీపీఐ-ఐడబ్ల్యూ) ఆధారంగా నిర్ణయిస్తారు.

10వ వంతు: గ్రాట్యుటీకి అదనంగా పదవీ విరమణ చేసిన రోజున ఏక మొత్తం చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. ఇది నెల వేతన మొత్తంలో (వేతనం ం డీఏ) 10వ వంతును లెక్కగట్టి చెల్లిస్తారు. దీనికి ప్రతి 6 నెలల సర్వీసును ఒక యూనిట్‌గా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ చెల్లింపునకు, పెన్షన్‌కు ఎటువంటి సంబంధం లేదు. దీనివల్ల పెన్షన్ తగ్గదు.

### కొత్తగా భారం పడదు

ఉద్యోగులు కొత్తగా తీసుకొస్తున్న యూపీఎస్‌ను ఎంచుకుంటే అదనపు భారం పడదు. ప్రస్తుతమున్న 10శాతం చందానే చెల్లించాల్సి ఉంటుంది.

ప్రభుత్వ వాటా 14.5 శాతం నుంచి 18శాతానికి పెరుగుతుంది.

ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి యూపీఎస్ బకాయిలను చెల్లించడానికి రూ.800 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. తన వాటా పెంపు ద్వారా ప్రభుత్వం అదనంగా రూ.6,250 కోట్లను భరించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో చేరితే అదనపు భారాన్ని అవే భరించాల్సి ఉంటుంది.

భాగస్వామ్య పెన్షన్ విధానంపై ఉద్యోగుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో గత ఏడాది కేంద్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా నియమితులైన టీవీ సోమనాథన్ నేతృత్వంలో ఒక కమిటీని ఆర్థికశాఖ ఏర్పాటు చేసింది. ఎన్‌పీఎస్‌లో చేయాల్సిన మార్పులపై సమీక్ష జరిపి సిఫార్సులు చేయాల్సిందిగా సూచించింది. మరోవైపు భాజపాయేతర పార్టీల పాలిత రాష్ట్రాల్లో భాగస్వామ్య పెన్షన్ విధానాన్ని ఎత్తేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) అమల్లోకి తెచ్చారు. ఈ నేపథ్యంలో అధ్యయనం జరిపిన సోమనాథన్ కమిటీ పలు సిఫార్సులు చేసింది.

యూనిఫైడ్ పెన్షన్ పథకం (యూపీఎస్) 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుందని టీవీ సోమనాథన్ తెలిపారు. ఇది ఇప్పటికే పదవీ విరమణ చేసిన, 2025 మార్చి 31వ తేదీ నాటికి పదవీ విరమణ చేయబోయే ఉద్యోగులకు వర్తిస్తుందని వెల్లడించారు. ఇప్పటికే పదవీ విరమణ చేసిన వారికి బకాయిలతో సహా చెల్లిస్తామని వివరించారు. బయో ఈ3..: బయో టెక్నాలజీ రంగంలో అభివృద్ధి దిశగా పయనించేందుకు వీలుగా తీసుకొచ్చిన బయో ఈ3 (ఆర్థిక, పర్యావరణ, ఉద్యోగ కల్పన కోసం బయో టెక్నాలజీ) విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. బయో టెక్నాలజీ రంగాల్లో పరిశోధన, అభివృద్ధికి ఈ విధానం దోహదపడనుందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు

# అధునాతన సాంకేతికతతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్

## మంత్రి రవ్‌నీత్ సింగ్, జీఎం అరుణ్ కుమార్ జైన్




రెజిమెంటల్‌బజార్,ప్రజావినికిడి:

అధునాతన టెక్నాలజీతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కేంద్ర రైల్వే సహాయమంత్రి రవ్‌నీత్‌సింగ్ అన్నారు.ప్రధాని మోదీ అమృత్ భారత్ స్టేషనలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను రూ.5వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు అయన వివరించారు. శనివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పనులను రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, డీఆర్ఎం భర్తేష్‌కుమార్ జైన్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి నీరజ్ అగర్వాల్, కార్పొరేటర్ దీపికలతో కలిసి ఆయన పరిశీలించి మాట్లాడారు. 2026 నాటికి పనులు మొత్తం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళ్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. కొత్త ప్లాట్‌ఫాంలు, లిఫ్టులు, వెయింటింగ్ హాల్స్, పార్కింగ్ స్థలాలు అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. చర్లపల్లి రైల్వేస్టేషన్ త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రాబోతుందని పేర్కొన్నారు.

# స్టాక్‌మార్కెట్‌లో నష్టాలతో అప్పులపాలై యువకుడి ఆత్మహత్య

## లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక బలవన్మరణం



శ్రీరాంపూర్, ఆగస్టు 24 ,ప్రజావినికిడి:

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించి ఉన్నతమైన జీవితం గడపాలని ఆశించిన ఓ యువకుడు అప్పులు చేసి స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టి నష్టపోయాడు.చివరికి చేసిన అప్పులు తీర్చలేక, లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లోని అరుణక్కనగర్‌కు చెందిన శ్రీకాంత్ (29) శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని చనిపోయాడు. దానికంటే ముందు తన ఆత్మహత్యకు కారణం చెబుతూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు.అరుణక్కనగర్‌కు చెందిన నామ్తాబాజీ రాములు పెద్ద కుమారుడు శ్రీకాంత్‌కు భార్య శృతి, 8నెలల కుమారుడు ఉన్నారు. మంచిర్యాలలో సెల్ పాయింట్ నిర్వహించే శ్రీకాంత్ కుటుంబసభ్యులకు తెలియకుండా ఏడాదిగా స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్ చేస్తున్నాడు. తెలిసిన వారు, బంధువుల వద్ద నుంచి రూ.5 లక్షలు, వేర్వేరు లోన్ యాప్‌ల ద్వారా మరో రూ.2లక్షలు అప్పు తెచ్చి షేర్ మార్కెట్‌లో పెట్టి నష్టపోయాడు.లోన్‌యాపలకు క్రమం తప్పకుండా వాయిదా(ఈఎంఐ)లు చెల్లించిన శ్రీకాంత్ ఆగస్టు నెలకు సంబంధించిన చెల్లింపులు చేయలేకపోయాడు. దీంతో ఆయా యాప్‌ల నిర్వాహకులు వేధింపులకు దిగగా వాటిని తట్టుకోలేక తీవ్ర నిర్ణయం తీసుకున్నాడు. అప్పుల వాళ్ళు తన కుటుంబసభ్యులను ఇబ్బంది పెట్టవద్దని వేడుకున్న శ్రీకాంత్ తాను అద్దెకు ఉంటున్న ఇంట్లోనే ఉరి వేసుకున్నాడు. శ్రీకాంత్ భార్య శృతి పుట్టింటిలో ఉండగా ఆమె చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ల్యాబ్ లో ప్రమాదం

## 24 మంది విద్యార్థులకు అస్వస్థత

**బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ఘటన**

**ప్రయోగాలు చేస్తున్న సమయంలో వెలువడిన వాయువులు**

**ఊపిరి ఆడక ఉక్కిరి బిక్కిరి**

**హుటా హుటిన హాస్పటల్ కు తరలింపు**

**స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**



గుంటూరుఆగస్టు 24,ప్రజావినికిడి:

బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో శనివారం ప్రమాదం చోటు చేసుకుంది. సైన్స్ ల్యాబ్‌లో అనుకోకుండా ప్రమాదకర వాయువులు విడుదలయ్యాయి. దీంతో ల్యాబ్‌లో ఉన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఊపిరి ఆడకపోవడంతో పలువురు ల్యాబ్ నుంచి బయటకు పరిగెత్తారు. మరికొంతమంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో ఉపాధ్యాయులు వారిని బాపట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో 24 మంది విద్యార్థులు అస్వస్థతకు గురవడంతో ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

అధికారులతో మాట్లాడిన చంద్రబాబు ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీసారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి.పిల్లల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయం లేదని.వైద్య సాయం అందిస్తున్నామని అధికారులు తెలిపారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం విజయవాడకు,లేదా గుంటూరుకు పంపాలని ఆదేశించారు ..

